9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

అమరావతి సంపుటి : 8 సంచిక : 13 పేజీలు : 4 | అంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక వెల : రూ.2.00 | సోమవారం 17 - ఆదివారం 23, ఏప్రిల్ 2023

AMARAVATI VOL : 8, ISSUE:13, PAGES : 4 | ANDHRA PRADESH CAPITAL FIRST TELUGU WEEKLY PRICE: RS.2.00 | Mon 17 - Sun 23, Apr 2023



## జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పై కేబినెట్ సబ్ కమిటీ భేటీ

**అమరావతి**

**- సమావేశంలో పాల్గొన్న మంత్రులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీ ధర్మాన ప్రసాదరావు, శ్రీ బొత్స సత్యనారాయణ, ముఖ్య సలహాదారు శ్రీ అజేయ్ కల్లాం**

**- మే 20 నాటికి 2వేల గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీ**

**- రాష్ట్ర వ్యాప్తంగా సర్వే ప్రక్రియ వేగవంతం**

**- ఇప్పటికే 1.94 లక్షల భూహక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం**

**- భూ వివాదాల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ల ద్వారా స్పెషల్ డ్రైవ్**

**- అర్బన్ ఏరియాల్లో పిఓఎల్ఆర్ నివేదికలు**

**: మంత్రుల కమిటీ**

అమరావతి: 1) అమరావతి సచివాలయంలోని మూడో బ్లాక్ లో గురువారం జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం అమలుపై మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు శ్రీ ధర్మాన ప్రసాదరావు, శ్రీ బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ అజేయ్ కల్లాంతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

2) సమగ్ర సర్వేపై ఇప్పటి వరకు అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రులు సమీక్షించారు. పథకం అమలుపై మంత్రుల కమిటీకి అధికారులు వివరాలను తెలియచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ...

3) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూహక్కు-భూరక్ష పథకంలో తొలి దశలో 2వేల గ్రామాల్లో మే 20వ తేదీలోగా సర్వే పూర్తి చేయాలన్న సీఎం శ్రీ వైయస్ జగన్ గారి ఆదేశాల మేరకు అధికారులు పనిచేయాలని కోరారు. డ్రోన్ సర్వే, మ్యాపింగ్, గ్రౌండ్ ట్రూతింగ్, రికార్డులపై వివాదాలను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

4) మొదటిదశలో భాగంగా 2వేల గ్రామాల్లో భూహక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు చురుగ్గా ఏర్పాటు చేయాలని మంత్రులు ఆదేశించారు. ఇప్పటి వరకు 1,94,571 భూహక్కు పత్రాలను ఇప్పటి వరకు సిద్ధం చేశారని, ఈకెవైసి ద్వారా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూవివాదాలకు ఆస్కారం లేకుండా భూయజమానుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

5) రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, దానితో పాటు అర్బన్ ప్రాంతాల్లో కూడా సర్వేను చురుగ్గా నిర్వహించాలని మంత్రులు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 యుఎల్బిల్లో 15 లక్షల ఎకరాలకు సర్వే చేయాల్సి ఉందని అన్నారు. అర్బన్ ఏరియాలోనే 5.5 లక్షల ఎకరాలు అగ్రికల్చర్ ల్యాండ్ గా ఉందని, మిగిలిన 9.44 లక్షల ఎకరాలు అర్బన్ ఏరియా కింద ఉందని అన్నారు. ఈ మొత్తం ఏరియాలో 38.19 లక్షల ప్రాపర్టీలను సర్వే చేయాల్సి ఉందని దీనిని కూడా నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రులు కోరారు.

6) ఈ నెలాఖరు నాటికి మొదటి దశలో గుర్తించిన 12వేల గ్రామాల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియలో 10,409 గ్రామాల్లో డ్రోన్ ఫ్లై ప్రక్రియ పూర్తయ్యిందని, 7158 గ్రామాల్లో డ్రోన్ ఇమేజ్ లను తీసుకున్నమని, 3758 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేశామని అధికారులు వివరించారు. అలాగే 2611 గ్రామాల్లో సర్వే పూర్తయ్యిందని, తుది దశ కోసం 2391 గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల పరిశీలన కూడా పూర్తయ్యిందని తెలిపారు. సర్వే ప్రక్రియలో జాప్యం లేకుండా ఉండేందుకు ముందుగానే రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నామని, దీనిలో భాగంగా 4 లక్షలకు పైగా రికార్డులకు మ్యుటేషన్ అవసరమని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. జూన్ నాటికి రాష్ట్రంలో డ్రోన్ ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఇప్పటి వరకు 86 చదరపు కిలోమీటర్ల మేర డ్రోన్ ఫ్లై పూర్తి చేశామని వివరించారు.

7) సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో భూ సరిహద్దులను గుర్తించేందుకు ఇప్పటి వరకు 25.8 లక్షల సర్వే రాళ్ళు సిద్దంగా ఉన్నాయని మైనింగ్ అధికారులు తెలిపారు. ఇప్పటికే 18.9 లక్షల సర్వే రాళ్ళను సరఫరా చేశామని, మరో 12.3 లక్షల రాళ్ళు ఆయా గ్రామాలకు తరలించడానికి సిద్దంగా ఉన్నాయని వివరించారు. రోజుకు 50 వేల సర్వే రాళ్ళను సిద్దం చేస్తున్నామని తెలిపారు. మే 20వ తేదీ లోగా సర్వే పూర్తయ్యిన గ్రామాల్లో రాళ్ళను పాతే ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు వెల్లడించారు.

8) అర్భన్ ప్రాంతాల్లో సమగ్ర సర్వేపై ఇప్పటి వరకు 30.11 లక్షల ప్రాపర్టీలను వెరిఫై చేశామని, దానిలో 36.32 లక్షల స్ట్రక్చర్స్ ఉన్నాయని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు మంత్రుల కమిటీకి వివరించారు. ఇప్పటి వరకు యుఎల్బీ సరిహద్దులను అన్నింటినీ మ్యాన్ వల్ గా గుర్తించామని, అందుబాటులో ఉన్న మున్సిపల్ రికార్డులను ఆధారం చేసుకుని పిఓఎల్ఆర్ నివేదికను సిద్దం చేసుకున్నామని తెలిపారు. అర్బన్ ఏరియాల్లో సర్వే కోసం మాస్టర్ ట్రైనర్ల ద్వారా అన్ని జిల్లాల్లోనూ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని అన్నారు.

9) ఈ సమావేశంలో సిసిఎల్ఎ జి.సాయిప్రసాద్, అటవీ దళాల అధిపతి వై.మధుసూధన్ రెడ్డి, పిఆర్%డ%ఆర్డీ కమిషనర్ సూర్యకుమారి, సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్, ఎంఎయుడి కమిషనర్ కోటేశ్వరరావు, డిఎంజి విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజధాని వార్తలు

# ఆలోచించండి

రోజురోజుకూ ప్రజలు చూసే ప్రసారా మాధ్యమాల్లో తిట్లపురాణాలు వినిపిస్తున్నాయి. టివిలలో పెట్టే చర్చల్లో పాల్గొనే వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, విషయ పరిజ్ఞానం ఉన్న నిష్ణాతులు వాదోపవాదాలు చేసే సమయంలో అనవసరమైన మాటలు మాట్లాడటం, ఒకరినొకరు తిట్టుకొవడం జరుగుతుంది. అనాలోచితనంగా మాట్లాడటం, ఏ మాత్రం ఓర్పు, సహనం పాటించకుండా ప్రత్యర్థులపై మాటల తుటాలు డోర్లిస్తున్నారు. అంతేకాకుండా ఇంకొంచం ముందుకుపోయి తిట్ల పురాణాలు వినిపిస్తున్నారు. బిగ్గరగా అరవడం చూస్తుంటే చాలా ఏబ్బెట్టుగా ఉంటోంది. ఒకసారి ఒకరే మాట్లాడాలి తప్ప ఇద్దరు లేక ముగ్గురు ఒకేసారి మాట్లాడటం మనం చూస్తున్నాం దీంతో వారు ఏం మాట్లాడుతున్నారో వాళ్ళకే గాకా వీక్షకులకు కూడా అర్థంకావడంలేదు.

తమ వాదనలను వినిపించే అవకాశాన్ని కోల్పోతూ వీక్షకులు అసహ్యించుకునేలా చేస్తున్నారు. ఇది ఏ మాత్రం సబబుకాదు. తమ వాదనలను ఆధారాలతో చెప్పడం, నేర్పుగా వినిపించడం చేయాలి. తమ విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని మాటలను నెమ్మదిగానే పదునుపెట్టి చెప్పాలి. అప్పుడే వీక్షకులు వింటారు. ఆలోచిస్తారు కూడా. నిజంగా ఎదుటి వ్యక్తి తమకు అన్యాయం చేశారానుకుంటే కోర్టులు చట్టాలు ఉన్నాయి. వ్యాజ్యం వేసుకోవచ్చు. అంతేగాని వ్యక్తిగత దూషణలు చేయకుడదు.


బాధ్యత మరచి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు ఏ మాత్రం ఇష్టపడరు. అంతేకాకుండా పారదర్శకతను తమ వాదనలతో వినిపించాలి. విమర్శలు చేయవచ్చు. ఆచారణత్మక విమర్శలు చేయాలి తప్ప ఎదుటివారిని ఇరకాటంలో పెట్టే ఆలోచన చేయకుంటే మంచిది. ప్రజలు హర్షిస్తారు. సద్విమర్శలతో ప్రజా సంక్షేమం కోరే నాయక గణం తామో కాదో తమ వాదనలతో వినిపించాలి. అంతేగాని అధికారం లేదని ప్రభుత్వంపై తప్పడు వాదనలు, అమలుచేయలేని కొండంత పథకాల గురించి విమర్శలు చేయటంతో తమ ఉనికిని తామే కోల్పోయే ప్రమాదముంది.

అలాగే ప్రచార మాధ్యమాలు కూడా కొన్ని నియమనిబంధనలు పాటించి తమ దగ్గరకు వచ్చే, మాట్లాడే ప్రతినిధులకు కఠినతరమైన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. ఎవరైనా అతిక్రమిస్తే తమ ప్రచార మాధ్యమాలలో మాట్లాడే అవకాశాన్ని ఇవ్వకూడదు. దీనివల్ల కొంతలోకొంతైనా వీక్షకులకు విషయ పరిజ్ఞానం తెలుస్తుంది. వాళ్ళు కూడా ఆలోచిస్తారు. ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రభుత్వ పథకాలను ఎలా వాడుకోవాలో తెలుస్తుంది. ఇంకా ఎన్నో విషయాలు విద్యార్థులు కూడా నేర్చుకునే అవకాశముంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే మన పురోగతి మనం చేసే పనుల మీద, మాట్లాడే విషయాల మీద, ఆచరించే భావలమీద ఆధారపడి ఉంటుందనటంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ప్రచార మాధ్యమాల్లో మాట్లాడే ప్రతినిధులు ఒకసారి ఆలోచించండి.

# ఇస్లామిక్ సోషలిస్టు భావాల ఆచరణ రూపం రంజాన్



వ్యాసకర్త: కవి కరీముల్లా




ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యల మూలాలు సామాజిక ఆర్థిక అసమానతల్లో ఉన్నాయనేది నిర్వివాదాంశం.వీటికి తక్షణ పరిష్కారాలుగా సోషలిజం,కమ్యూనిజం సిద్ధాంతాలు వెలుగులోకి వచ్చాయి.వాటి విశ్లేషణ అలా ఉంచితే అవి నిర్వహించిన ఉద్యమాలు పీడిత ప్రజలకు బాసటగా నిలిచాయనడంలో సందేహం లేదు.ప్రపంచాన్ని ప్రభావితం చేసిన సోషలిస్టు సిద్ధాంతకర్తలపై ఇస్లాం ప్రభావం ఉందని నేను గట్టిగా నమ్ముతాను.రంజాన్ మాసానికున్న విశిష్టత ఏమిటంటే సామాజిక,ఆర్థిక సమానత్వ ఆచరణకు సంబంధించిన స్ఫూర్తిని పొందడమే.
ఇస్లాం కలిమా,నమాజ్,జకాత్,రోజా,హజ్ అనే మూల స్థంభాలపై ఆధారపడివుంది.ఇందులో జకాత్ చాలా ప్రధానమైనది.ఆర్థిక స్థోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపద నుండి పేదలకు జకాత్ చెల్లించాలి.ఇది దానం కాదు పేదల హక్కు అని ఇస్లాం చెప్తుంది.ఈ భావనే సోషలిస్టు భావాలకు పునాది వేసింది."వారి సంపాదనలో పేదలకు,అవసరార్థులకు హక్కు ఉంది"అని దివ్య ఖుర్ఆన్ చెప్తుంది.ఇస్లామియా చరిత్రలో తొలి ఖలీఫా అబూబకర్ సిద్ధిఖ్ గారు నిరుపేదల హక్కు ఐన జకాత్ చెల్లించని ధనిక ముస్లింలపై యుద్ధం ప్రకటిస్తానని చెప్పారు.ధనిక వర్గం సాగించే దోపిడీని ఇస్లాం అంగీకరించదు.

భూమిపై,దాని లోపల ఉన్న సంపద అంతా దైవానికే చెందుతుంది.వీటిపై మనిషి తాత్కాలిక అధికారాన్ని మాత్రమే పొందాడు.కనుక ఏ మనిషి తన సంపదను తన గుత్త సొత్తుగా భావించరాదు.సమాజంలోని ధనికులు తమ సంపదలోని కొంత భాగాన్ని ఖచ్చితంగా నిరుపేదలకు పంచితీరాలి.లేదంటే రాజ్యమే ఆ పని చేయాలి.ఒక ధనికుడు నిరుపేదల ఈ హక్కును తృణీకరించినంత కాలం అతని సంపద,అతని ఆత్మ ప్రక్షాళనం కాదని ప్రవక్త ముహమ్మద్(స)చెప్పారు.జకాత్ వ్యవస్థ రెండు విరుద్ధమైన అతిశయాల మధ్య సంతులనాన్ని ఏర్పరుస్తుంది.నాగరికతకు పునాది కాగల శీల నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టం ద్వారాను,వ్యవస్థీకృతమైన(స్వచ్ఛందమైనది కాదు)జకాత్ అనబడే విధానం ద్వారాను పతిష్ఠ పర్చడం జరిగింది.మార్కెట్ సృష్టించే గుత్తాధిపత్యం,వడ్డీ,అదనపు రాబడి,అక్రమ నిల్వలు,జూదం ఇత్యాది వాటిని నిషేధించి సమ సమాజ భావాలకు పవిత్ర ఖుర్ఆన్ బాట వేసింది.

స్వయాన ప్రవక్త ముహమ్మద్(స)"తన పొరుగున ఉన్న వారు ఆకలితో ఉండటాన్ని చూసి సహించే వ్యక్తి నిజమైన దైవ విశ్వాసి కాజాలడు"అన్నారు.ఏ వ్యక్తి తన అవసరాన్ని మించిన సంపద కూడబెట్టరాదని బోధించారు.జకాత్ పై సమాజంలోని నిరుపేదలకు,ఆగత్యపరులకు,వితంతువులకు,వెట్టి చాకిరి విముక్తి కోరేవారికి,రుణగ్రస్థులకు,దైవ మార్గంలో శ్రమించే వారికి హక్కులుంటాయి.

ఎకనమికల్ సర్వే ఆఫ్ ఇండియా2004-05లో ఇచ్చిన నివేదిక ప్రకారం 26%దారిద్ర్యరేఖ దిగువున జీవిస్తున్నారు.ముందు ముస్లింలు తమ మధ్య ఉన్న ఆర్థిక అంతరాలను రంజాన్ స్ఫూర్తితో సామూహికంగా జకాత్ చెల్లించడం ద్వారా దూరం చేసుకోవాలి.దీనికి కొద్ది శాతమే ఉన్నా ధనిక ముస్లింలు పూనుకోవాలి.

సహాయం చేయడంలో కుల మత వివక్షత చూపరాదు.ప్రతి రంజాన్ మాసం మనకు ఒక కార్యాచరణ క్షేత్రం కావాలి.అప్పుడే రంజాన్ మాసం యొక్క పరలోక,ప్రాపంచిక ఉద్దేశ్యాలు నెరవేరతాయి.ఎన్నో ఉదాత్తమ భావాలకు నెలవైన పవిత్ర ఖుర్ఆన్ రంజాన్ మాసంలో అవతరించడం మానవజాతి చరిత్రలో గొప్ప మలుపు.




# ఆత్మబలమే ఆమె ఆయుధం



శరీరంలో అన్ని భాగాలు సరిగా పనిచేస్తున్నవాళ్లే చాలా మంది ఏ పనీ చేయకుండా బతుకు ఈడుస్తున్నారు. కానీ ఓ యువతి మాత్రం తనకు కళ్లు పోయినా ఏ పని చేయలేను అని ఆత్మనూన్యతకు లోనుకాకుండా, కష్టపడి జిల్లా కలెక్టర్ గా ఎదిగిన తీరు అభినందనీయం. ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

ఆరేళ్ల వయస్సులోనే చూపు కోల్పోయిన ప్రాంజల్ పాటిల్ అత్యంత కఠినమైన సివిల్ సర్వీస్‌లో 124వ ర్యాంకు సాధించి అక్టోబరులో తిరువనంతపురం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2018 నుంచి ఇప్పటివరకు ఎర్నాకుళంలో ఆమె అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. మహారాష్ట్రలోని ఉల్హాస్‌నగర్‌లో ప్రాంజల్ జన్మించారు. పుట్టుకతోనే ఆమెకు పాక్షిక అంధత్వం ఉంది. ఆమె కంటిచూపు పూర్తిగా పోవచ్చునని డాక్టర్లు ఆమె తల్లిదండ్రులకు ముందే చెప్పారు. కానీ అది చాలా ముందుగానే సంభవించింది. ఆమె రెండో తరగతి చదువుతున్నపుడు ఓ సహ విద్యార్థి పెన్సిల్‌తో ఆమె కంట్లో పొడవడంతో ఆమె పూర్తిగా కంటిచూపు కోల్పోయారు.

అయినా ప్రాంజల్ సాధారణ స్కూల్‌లో చదువు కొనసాగించారు. తర్వాత పరిస్థితిలు చాలా కష్టంగా మారాయి. ఆమెను బద్లాపూర్‌లోని ఒక స్కూల్‌లో చేర్చారు. అక్కడి వాతావరణంలో ఆమె ఇమడలేకపోయారు. దీంతో ముంబైలోని దాదర్‌లో గల కమలాబాయి మెహతా స్కూల్‌లో ఆమెను చేర్చారు. అక్కడ సోమవారం నుంచి శుక్రవారం వరకు అదే స్కూల్లో ఉండేది. కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే ఆమె ఇంటికి వచ్చేది అని ఆమె తండ్రి ఎల్బీ పాటిల్ చెప్పారు.

హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్ (హెచ్ఎస్‌సీ) పరీక్షల్లో జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన ప్రాంజల్ పాటిల్ ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో ఆమె చేరారు. అంధుల కోసం అవసరమైన సదుపాయాలన్నీ ఆ కాలేజీలో ఉన్నాయి. ప్రాంజల్ విశ్వవిద్యాలయం స్థాయిలో ఫస్ట్ ర్యాంక్‌తో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

2016లో జరిగిన యూపీఎస్సీ పరీక్షలు రాసి, 773వ ర్యాంక్ సాధించారు. దీంతో ఆమెకు భారత రైల్వే అకౌంట్స్ సర్వీస్ (ఐఆర్ఏఎస్)లో ఉద్యోగం వచ్చింది. అయితే ఆమె అంధురాలని తెలియడంతో ఉద్యోగం ఇవ్వడానికి తిరస్కరించారు. పట్టు వదలని ప్రాంజల్ తర్వాతి ఏడు జరిగిన యూపీఎస్సీ పరీక్షల్లో 124వ ర్యాంక్ సాధించారు. దీంతో ఐఏఎస్‌గా ఎంపికైన ఆమె శిక్షణలో భాగంగా ఎర్నాకుళంలో అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు.

రైల్వే ఉద్యోగం తిరస్కరణకు గురికావడంపై తానెంతో వేదనకు గురయ్యానని, కళ్లకు చేసిన శస్త్రచికిత్స విఫలమైనందు వల్ల కూడా నొప్పిని అనుభవించానన్నారు. తిరువనంతపురంలో ఆమె బాధ్యతలు స్వీకరిస్తున్న కార్యక్రమంలో సామాజిక న్యాయ విభాగం సెక్రటరీ బిజు ప్రభాకర్ పాల్గొన్నారు. ఇప్పుడు ఏకంగా ఓ జిల్లాకి సబ్ కలెక్టర్ అయ్యారు. పరీక్షల సమయంలో రికార్డు చేసిన ఆడియో టేపులను ఇయర్ ఫోన్స్ ద్వారా విని పరీక్షలు రాసిన ఆమె ఆత్మబలంతో సాధించలేనిది ఉండదని నిరూపించారు.


## ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం పూర్తికి చర్యలు:సిఎస్

**డిసెంబరు నెలాఖరుకు లంబసింగి గిరిజన ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం పూర్తికి చర్యలు:సిఎస్**

అమరావతి,18 ఏప్రిల్:రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగిలో సుమారు 35 కోట్ల రూ.లఅంచనాతో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణాన్ని డిశంబరు నెలాఖరు లోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ప్రధానమంత్రి వర్యుల సలహాదారు అమిత్ ఖేర్ కు వివరించారు.దేశవ్యాప్తంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంల నిర్మాణాల ప్రగతిపై మంగళవారం ఢిల్లీ నుండి ప్రధానమంత్రి సలహాదారు అమిత్ ఖేర్ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మాచింగ్ గ్రాంటు 15 కోట్ల రూ.లు సిఎస్ఎస్ స్కీమ్ ‘Support to TRI గ్రాంటుతో పాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ బిల్డింగ్ నిధుల కలిపి సుమారు 35 కోట్ల రూ.ల అంచనాతో లంబసింగిలో చేపట్టిన ట్రైబల్ ఫ్రీడం ఫైటర్ మ్యూజియం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.డిశంబరు నెలాఖరు నాటికి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.ఇప్పటికే ఇంటర్నల్ రోడ్లు,నీటిసరఫరా పనులు ప్రగతిలో ఉన్నాయని సిఎస్.డా.జవహర్ రెడ్డి వివరించారు.ఈట్రైబల్ ఫ్రీడం ఫైటర్ మ్యూజయం ఏర్పాటు పనులు 4 కాంపొనెంట్లలో జరుగుతున్నాయని చెప్పారు.ట్రైబల్ హట్ తో కూడిన రెస్టారెంట్,ఎంట్రెన్స్ ప్లాజా,యాంపీ థియేటర్,మ్యూజియం,హార్డ్ స్కేపింగ్,ల్యాండ్ స్కేపింగ్,కాంపౌండ్ గోడ వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ప్రధానమంత్రి సలహాదారు అమిత్ ఖేర్ కు వివరించారు.

ఈవీడియో సమావేశంలో ప్రధానమంత్రి వర్యుల సలహాదారు అమిత్ ఖేర్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో మంజూరైన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను కోరారు.

ఈవీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ,గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే,గిరిజన సంక్షేమశాఖ సంచాలకులు జె.వెంకట మురళి,అదనపు సంచాలకులు ఇ.రాంబాబు,ఇఎన్సి ఎస్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





విజయవాడ : రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఏపీ ప్రభుత్వం ఇఫ్తార్ విందు, ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వన్ టౌన్ విద్యాధరపురంలోని మినీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు విందులో పాల్గొన్న డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు...




Call # 988 549 5805

# విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో మొదటి జాతీయ మూట్ కోర్ట్ పోటీలు




**అమరావతి:**

**విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో విఐటీ ఏపి స్కూల్ ఆఫ్ లా , కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మొదటి జాతీయ మూట్ కోర్ట్ పోటీలు**

విఐటీ ఏపి విశ్వవిద్యాలయంలో విఐటీ ఏపి స్కూల్ ఆఫ్ లా , కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మొదటి జాతీయ మూట్ కోర్ట్ పోటీలను మూడురోజుల పాటు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ది. 15 ఏప్రిల్ 2023 నాడు ఈ జాతీయ మూట్ కోర్ట్ పోటీలను ముఖ్య అతిధులు శ్రీ రావు రఘునందన్ రావు (ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి) శ్రీ కె. లక్ష్మణ్ (తెలంగాణ హైకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి) ప్రారంభించారు. మూట్ కోర్ట్ పోటీల యొక్క ప్రధాన లక్ష్యం న్యాయవాద వృత్తిని కొనసాగించడానికి మరియు న్యాయ రంగంలో రాణించాలనే అభిరుచి ఉన్న ప్రపంచ న్యాయ నిపుణులను ప్రోత్సహించడం.

మూట్ కోర్ట్ పోటీలలో అభివృద్ధి చెందుతున్న న్యాయ రంగంలో పోటీ చట్టం యొక్క కీలక పాత్రను తెలియచేయడంతో పాటు, పోటీ ప్రక్రియను తప్పుగా సూచించడం మరియు ప్రక్రియను దెబ్బతీసే ప్రవర్తనలో సంస్థలు పాల్గొనడాన్ని నిషేధించడం పోటీ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం. పోటీ చట్టం మరియు దాని పటిష్టమైన అమలు ఆర్థిక వాతావరణాన్ని నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది మరియు వ్యాపార ఒప్పందాలు న్యాయమైన పోటీ సూత్రాలకు కట్టుబడి ఉంటాయి.

ఈ సందర్భంగా శ్రీ రావు రఘునందన్ రావు (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి) మాట్లాడుతూ న్యాయవాద కళను మూట్ కోర్టులు నేర్పుతాయని అన్నారు. మూట్ కోర్టులు న్యాయమూర్తిని సమర్థవంతమైన మార్గంలో ఒప్పించే సామర్థ్యాన్ని పెంచుతాయని , లా గ్రాడ్యుయేట్లు కూడా చట్టం యొక్క డొమైన్‌లో మారుతున్న ట్రెండ్‌లతో సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఖచ్చితత్వం న్యాయవాది యొక్క నిజమైన హాల్ మార్క్ అని, కేసును బాగా అర్థం చేసుకున్నప్పుడు వాస్తవాలను ఖచ్చితంగా న్యాయమూర్తి ముందు సమర్పించగలుగుతారని తెలియచేసారు. న్యాయస్థానం ముందు వాస్తవాలను బాగా సమర్పించినప్పుడే, న్యాయవాదులు న్యాయమూర్తి యొక్క మెప్పును పొందగలరని తెలియచేసారు.

అలాగే శ్రీ కె. లక్ష్మణ్ (గౌరవనీయులైన తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి) మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ఒక ఉన్నతమైన వృత్తి అని, న్యాయం చేయడానికి అత్యంత అంకితభావంతో చేయాలని అన్నారు. చిత్తశుద్ధి మరియు కృషితో ఉన్నత స్థానాలకు చేరవచ్చునని తెలియచేసారు. చట్టంలోని ప్రాథమిక సూత్రాలను అర్థం చేసుకోవాలని, అప్పుడే న్యాయవాద వృత్తిలో రాణించవచ్చునని తెలియచేసారు. అన్నారు.

విఐటీ ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా.ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ మూట్ కోర్ట్ పోటీ ప్రాముఖ్యతను తెలియచేసారు. అంతే కాకుండా న్యాయవాద విద్యార్థుల న్యాయవాద నైపుణ్యాలను చక్కదిద్దడానికి మరియు విచారణ కోసం నిజమైన కోర్టుకు హాజరు కావడానికి ముందు వారి విశ్వాసాన్ని మెరుగుపచుకోవటానికి ఇటువంటి మూట్ కోర్ట్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియచేసారు.

డా౹౹ బెనర్జీ చక్కా (డీన్, విఐటీ ఏపి స్కూల్ ఆఫ్ లా) మాట్లాడుతూ, మూట్ కోర్ట్ అనేది చట్టపరమైన ప్రక్రియలు మరియు ట్రయల్స్ జరిగే నిజమైన కోర్టు గదికి సూక్ష్మ రూపమని అన్నారు. దీనిని మాక్ కోర్ట్ అని కూడా పిలుస్తారు, దీనిలో న్యాయ విద్యార్థులు నిపుణులుగా వ్యవహరిస్తారు మరియు సృజనాత్మకంగా ఆలోచించే సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి, ప్రశ్నించినప్పుడు నమ్మకంగా సమాధానమివ్వడానికి మరియు వారి వక్తృత్వం, రచన మరియు ఒప్పించే నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో విఐటీ – ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా౹౹ జగదీష్ చంద్ర ముదిగంటి , స్నేహ గౌడ్ (ఫ్యాకల్టీ కన్వీనర్, మొదటి జాతీయ మూట్ కోర్ట్ పోటీలు) న్యాయ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


## RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్:
info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యంఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- **సాగర్ బోర్ వెల్స్**
  **ప్రో.మల్లవరపు రమేష్ బాబు**
  **మంగళగిరి 981075683,652246869**
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 87902 27564
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎథ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వేలియన్స్ కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

- **Apartment for Sale**
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing * Car parking available * 3rd floor, 3 bed rooms #Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

**CONTRACT PROJECT JOBS**


1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions
5) 2 years in GIS experience - 3 positions

Contact:
Ramana-+919949794297
ramana@sresol.com





Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com